షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 4 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# సీఎం ట్రాప్‌లో బీఆర్ఎస్?

## అర్థం కానీ రేవంత్ వ్యూహం

ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్‌గా మీడియాలో వస్తాయి. ఒకేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూం టారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు.




3

### ఒకే స్థంభానికి మూడు వీధి దీపాలు పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారి








**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి నవంబరు 03**

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో కీర్గుల్ కె వీధిలైట్లు ఉన్న చోట ఒకే స్థంభానికి మూడు మూడు వీధి లైట్లు ఉన్నాయి లేని చోట ఒక్క వీధి లైటు ఉండకపోవడం వలన ప్రజలు రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు గత ప్రభుత్వ యవ్వారం నడిపిస్తున్న అధికారి లేని చోట తన ఇంటి దగ్గరలో లైటు వెలిగిస్తున్నారు ఎంతో ఇబ్బంది పడుతున్నా గ్రామస్థులు ఎన్నిసార్లు విన్నవించినా గ్రామ పంచాయతీ కార్యదర్శిని షణ్ముఖ వెలుగు దినపత్రిక విలేఖరి వివరణ అడుగగా మీకెందుకు బ్రో అని నిర్లక్ష్యంగా సమాచారం ఇచ్చారు ఇలాంటి అధికారులు ఉన్నంతసేపు గ్రామ కీర్గుల్ కె గ్రామస్తులు మండిపడుతున్నారు అలాగే వరి ధాన్యం గ్రామ చుట్టూ మధ్యలో ఎండబెట్టడం వీధిలైట్లు తప్పని తప్పనిసరిగా అవసరం అలాగే ఎన్ని సార్లు చెప్పిన ఇప్పటివరకు పెట్టకపోవడం చాలా దురదృష్టకరణం ఇప్పటికైనా ప్రభుత్వం మారిన అలాగే చెత్తబుట్టిని కూడా రెండు రోజులకు తీయకపోవడం మరియు ఉన్న చెత్త ఎక్కడ ఉన్న అక్కడనే చెత్త గత ప్రభుత్వం వివరణ నడిపిస్తున్న గ్రామం పంచాయతీ కార్యదర్శి



### భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

- టీబీ వ్యాధిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం
- అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైందని వ్యాఖ్య
- ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడి

2

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

- త్వరలోనే న్యూ ఎనర్జీ పాలసీని తీసుకొస్తాం
- విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం
- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగావాట్లు అవకాశం ఉంటుంది
- 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు
- 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.
- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన
- భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**యాదాద్రి**


కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం) పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో - మిగతా3లో



### కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం..

- మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్
- దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయి
- కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది
- భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

3



### అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు

- బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే చొరబాటుదార్లను తరమివేస్తాం
- బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయింది
- జార్ఖండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం"
- గిరిజన సంక్షేమానికి కట్టుదిట్టమైన చట్టాలు చేస్తాం
- ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

2

### విద్యా హెర్బ్స్ ఫ్యాక్టరీ మిర్చి ఉత్పత్తులు నిలిపివేసే వరకు మా పోరాటం ఆగదు

**గళమెత్తిన మరిపెడ ప్రజలు**

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 03**







విద్యా హెర్బ్స్ ఫ్యాక్టరీ మిర్చి ఉత్పత్తులను నిలిపివేసే దాకా మా పోరాటం ఆగదని మరిపెడ గ్రామ యువకులు స్పష్టం చేశారు. మరిపెడ లో జరిగిన మిర్చి ఫ్యాక్టరీ వ్యతిరేఖ ఉద్యమ సన్నాహక సమావేశంలో పాల్గొన్న యువకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ మరిపెడ కు యమ పాశంగా మారిన విద్యా హెర్బ్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా రాత్రింబవళ్ళు ఘాటుతో కూడుకున్న విష వాయువులను గాలిలోకి వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఫ్యాక్టరీ వ్యర్థాలు ప్రక్కనే వున్న నల్ల చెరువులోకి వదలడం వలన చెరువులోని నీరు కలుషితమై అందులోని చేపలు తిన్న గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు రక్షించాల్సిందిగా కోరారు త్వరలోనే గ్రామస్థులందరూ ఏకమై జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మా పోరాటం ఉధృతం చేస్తామన్నారు.మరోసారి సమావేశం ఏర్పాటు చేసి మా కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు ఈ సమావేశంలో ఎండీ అజీజ్ ఉప్పల సతీష్ దేవర శెట్టి లక్ష్మి నారాయణ ముదిరెడ్డి పవన్ రెడ్డి,ఎడెల్లి శివ,సుంకరి అశోక్,గుండగాని నరేష్, రేఖ రమేష్, దేవర శెట్టి కృష్ణమూర్తి, దేవర శెట్టి నిర్మల రాజు,నరేష్ నాయక్,అజయ్ చారీ తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 సోమవారం 4 నవంబర్ 2024

# సభ్యత్వం లో రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న నర్సంపేట బిజెపి

**జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 03:** సెప్టెంబరు 1వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 22500 సభ్యత్వాలతో విజయవంతం చేయాలని బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట లో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్న బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తూ మోడీ నాయకత్వం దేశానికి అవసరమని ప్రజలు గుర్తించారని, అందుకే మూడోసారి ప్రధానిగా అవకాశం ఇచ్చారన్నారు. 10 సంవత్సరాల క్రితం అభివృద్ధిలో, మౌళిక వసతుల కల్పనలో 70 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ విఫలమైందని, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్, ముద్ర రుణాల వంటి సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీలో సభ్యత్వం కొత్త కార్యక్రమం కాదని అన్నారు యువతను అత్యధికంగా సభ్యత్వం లో భాగస్వామ్యం చేశామన్నారు. తెలంగాణలో 2028లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రియాశీల సభ్యత్వం నర్సంపేట నియోజకవర్గం నుండి 145 మంది క్రియాశీల సభ్యత్వం పొందారని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అహర్నిశలు కష్టపడి పని చేసిన మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు వివిధ మోర్చాల నాయకులకు, మహిళా మోర్చా సోదరీమణులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రానున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్ లలో వందకు వంద శాతం ప్రతి గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థులు మరియు పోటీ బరిలో నిలబడతారని అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎలక్షన్ లలో అత్యధిక శాతం యువత కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ఈసమావేశంలో వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి 17వ వార్డు కౌన్సిలర్ గోల్యా నాయక్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము, కొనుకటీ నవీన్ తౌటం నిశాంత్ వరంగల్ జిల్లా) మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి సీనియర్ నాయకులు పొదిళ్ల రామచందర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు పాలకులకు ప్రజా ఉద్యమాలే ప్రత్యామ్నాయం

**కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యత తక్షణ అవసరం**

**ఈనెల 7న హైదరాబాదులో జాతీయ సెమినార్**

**ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 03 :** దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టాలని అందుకోసమే ఎం సిపిఐ(యు) కృషి చేస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన ఆదివారం స్థానిక నర్సంపేట పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు కేంద్రంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు పాల్పడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని లౌకికత్వాన్ని కాలరాస్తున్నదని రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని, కష్ట జీవుల హక్కుల కోసం దేశ సంపద రక్షణ కోసం పోరాడే శక్తుల పై నియంతృత్వాన్ని నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హిట్లర్ పాలనను తలపిస్తుందని అన్నారు. స్వదేశీ విధానం అంటూనే దేశ సంప్రదాయాలను సంస్కృతిని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులు సామాజిక శక్తులు వామపక్ష పార్టీలు ఐక్యంగా ప్రజా ఉద్యమాల కు శ్రీకారం చుట్టాలని అందులో భాగంగానే ఎం సిపిఐ(యు), ఆర్ ఎం పి ఐ పార్టీలు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ (సిసిసి) గా ఏర్పడి పనిచేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో నవంబరు 5 6 7 తేదీలలో కమ్యూనిస్టు కో ఆర్డినేషన్ కమిటీ (సిసిసి) జాతీయ సమావేశాలు హైదరాబాదు లోని ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 7 న అక్టోబర్ విప్లవం గుర్తు చేసుకుంటూ 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు– మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం–వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు దీనికి అన్ని కమ్యూనిస్టు పార్టీల జాతీయ నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ జాతీయ సెమినార్ జయప్రదం చేయడానికై కార్యకర్తలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సెమినార్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య కేశెట్టి సదానందం కలకొట్ల యాదగిరి దామ సాంబయ్య మార్త నాగరాజు అనుమాల రమేష్ కలకోట్ల నవీన్ ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాశూక్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ నంది అవార్డు అందుకున్న సామాజిక సేవా కార్యకర్త తోట రవి



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 03:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం ధర్మారావు పేటకు చెందిన సామాజిక సేవా కార్యకర్త తోట రవి ని అంజలి మీడియా సంస్థ కాకతీయ నంది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. సమాజం బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి తన గ్రామంలోను ఇతర గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలను పొందాడు. ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలను అంద విశ్వాసాలను తొలగించేందుకు నిర్విరామ కృషి చేస్తూ....ప్రజలను చైతన్య పరుస్తూ అనుక్షణం సమాజ శ్రేయస్సు కై పరితపించే "యువ రవి కిరణం" తోట రవి పదుల సంఖ్యలో రక్త దానం చేసి, రక్త దానం అవయవ దానం గురించి అనేక అవగాహన కార్యక్రమాల తో చైతన్య పరిచాడు. కలెక్టర్ గవర్నర్ వంటి వారితో అవార్డులు పొంది ప్రముఖులచే ప్రశంసించబడుతూ ముందుకు సాగుతున్న తోట రవి ని అంజలి మీడియా వారు కాకతీయ నంది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకున్న తోట రవి కి సన్నిహితులు అభినందనలు తెలియజేశారు

## మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్ర పటాలకు పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 03:** జమ్మికుంట గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్– బి అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక వసతి గృహాలు రెసిడెన్సీ స్కూల్ లలో బీసీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మైనార్టీ గురుకుల పాఠశాలలో పిల్లలకు మూడవ తరగతి నుండి పీజీ విద్యార్థుల వరకు మెస్ చార్జీలు పెంచి నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మదన్ రావు ఫిషర్ మెన్ నాయకులు పింగిలి రాకేష్ బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడగంటి రవీందర్ సతీష్ రెడ్డి బుర్ర కుమార్ గౌడ్ దుగ్గల భాస్కర్ ఇమ్రాన్ తిరుపతి శ్రీనివాస్ గుల్లి జపానియా దొడ్డే సదానందం తోట స్వప్న బుడిగే శ్రీకాంత్ సుమన్ చంచల శ్రీనివాస్ పందిళ్ళ శంకర్ మైస సాంబయ్య అధిక సంఖ్యలో కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మరిపెడ శివాలయంలో కార్తీక మాసోత్సవ పూజలు

**నిత్యం ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం**





**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 03:** ప్రసిద్ధి గాంచిన మరిపెడ శ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో కార్తీక దామోదర మాసోత్సవ నిత్య పూజలు అర్చకులు పాకాల రఘురామ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి ప్రదోష వేళ ప్రతినిత్యం ఆకాశ దీప ప్రజ్వలన పూజా కార్యక్రమానికి మహిళా భక్తులు హాజరై తైల సమర్పణ చేస్తూ భక్తి ప్రపత్తులతో స్వామి వారిని దర్శించుకుంటున్నారు శివ దీక్ష స్వీకరించిన శివ స్వాముల శివ నామ స్మరణ లతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగుతూ కార్తీక శోభ సంతరించుకుంటుంది.

## పేదింటి గిరిజన నాయకుని కష్టానికి దక్కిన గుర్తింపు- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్

**పార్టీ ఓటమి లో సైతం కాంగ్రెస్ జండా వదలని వైనం**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 03:** మహబూబాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ గా డోర్నకల్ నియోజకవర్గ సిరోలు మండల రేకుల తండాకు చెందిన ఇస్లావత్ సుధాకర్ నాయక్ ను వరించింది, సుధాకర్ నాయక్ పనితీరు, నమ్మకమైన వ్యక్తిత్వం, పార్టీ అధిష్టానం పట్ల విధేయత వెరసి వ్యవసాయ మార్కెట్ పదవి దక్కింది, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ సూచనతో ప్రభుత్వం ఆయనను నియమించింది. ఈ సందర్భంలో సుధాకర్ నాయక్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకం వమ్ము కాకుండా నా ఈ బాధ్యతకు న్యాయం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి లకు ఇతర పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

## నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్ రావు



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 03:** డీఎస్సీ లో నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన ఖానా పురం మండలం అశోక్ నగర్ కు చెందిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ గ్రామానికి చెందిన జగటి సంపత్ స్కూల్ అసిస్టెంట్ గా జాడి నరేష్ ఎస్జీటీ లుగా సింగరబోయిన శృతి జాడి రాధ నీరటి మాధవి నీరటి కిరణ్ ఎల్ది విజయ్ రాపోలు మురళి రాఘవేంద్ర ఉపాధ్యాయులుగా పోస్టింగులు పొందారు. నూతన ఉపాధ్యాయులను సన్మానించిన సందర్భంగా తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కు కట్టుబడి వచ్చిన ఆరు నెలల్లోనే ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అశోక్ నగర్ గ్రామంలో ఇంతకు ముందు ఎన్నడూ లేని రీతిలో ఒకేసారి ఎనిమిది మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఆర్మీ , పోలీస్ విభాగాలలో అశోక్ నగర్ గ్రామం నుంచి 75 మంది ఉండడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుత్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న మాజీ వార్డు మెంబర్ పొనుగోటి ప్రవీణ్ గ్రామ ఉపాధ్యక్షులు బండి సంజీవ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య బుర్ర మురళి ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ అధ్యక్షులు కుస మునింధర్ ,బీసీ సెల్ అధ్యక్షులు కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్ రసాల రమేష్ ఇరుప లక్ష్మణ్ బుడిగే కొమురయ్య కదూర్ సమ్మయ వజ్ర శ్రావణ్ వేంపల్లి సాయి గట్టి రవి ఓడపెల్లి రాజు అలకుంట రాజు గోనెల మురళి బుడిగే రాజు వట్టం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విప్ బీర్ల కు ముక్తేశ్వర ప్రసాదాన్ని అందజేసిన అంజయ్య స్వామి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 03:** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యూకే లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సన్మానించి కాళేశ్వరం ముక్తే శ్వర స్వామి ప్రసాదాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ ప్రజల మనిషి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఇంకా అద్భుతమైన సేవలు అందించేందుకు మంత్రిగా అవకాశం



రావాలని ఆకాంక్షించారు. విదేశీ పర్యటనలో భాగంగా అక్కడ ఉద్యోగం చేస్తున్న మన దేశం వారితో పాటు తెలుగు వారిని కలుసుకొని వాళ్ళ కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడం ఆనందదాయకమన్నారు.

## చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా శ్రీ సాయి మహదేవ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 03 :** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సాయిబాబా దేవాలయం దగ్గర చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు కో ఆప్షన్



సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు,శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొంతమంది దాతల సహాయంతో నిర్మించిన శ్రీ సాయి మహదేవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన టీ పీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పీర్జాది గూడ మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి దర్గా దయాకర్ రెడ్డి కార్పొరేటర్ లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి సుభాష్ నాయక్ ,అనంత్ రెడ్డి,మద్ది యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి,పప్పుల అంజిరెడ్డి ఈశ్వర్ రెడ్డి,బండారి రవీందర్,శ్రీధర్ రెడ్డి,యాసారం మహేష్,బోడిగే కృష్ణ కుర్ర శ్రీకాంత్ గౌడ్,పెంటయ్య గౌడ్ కో ఆప్షన్ సభ్యులు బొడిగే రాందాస్,శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పై పిల్లి సుధాకర్ చేసిన తన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలి



### యంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 03:** మాల మహానాడు నేత పిల్లి సుధాకర్ మంద కృష్ణ మాదిగ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహహరించు కోవాలని యంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్న జరిగిన మాల మహానాడు పాద యాత్ర లో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వ్యాఖ్యలు ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా వున్నాయని ఆ విధంగా మాట్లాడం సరైన పద్ధతి కాదని అన్నారు మంద కృష్ణ మాదిగ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన విషయంలో ముందుగా ఎస్సీ వర్గీకరణ జరిపి మాదిగలకు దక్కాల్సిన ఉద్యోగాలను ఇవ్వాలి వర్గీకరణ చేయక ముందు ఉద్యోగాలు భర్తీ చేయడం సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న యంఎస్పి జాతీయ నేత బొర్రా బిక్షపతి ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి దూప్పెల్లి అనిల్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాంగంటి రమేష్ మాదిగ యం ఎస్పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య దూడపాక వెంకన్న గుగ్గిల నవీన్ తుడం ప్రభాకర్ వెంకటేశ్వర్లు ప్రవీణ్ నారాయణ అరవింద్ చింత వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ మండల కమిటి డిమాండ్


**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 03 :** రాష్ట్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేపట్టి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా రైతులను కాపాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని జాతీయ విపత్తు కింద ప్రకటించి పత్తి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పత్తి పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 475 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. ఈ ఏడాది పత్తి పంట దెబ్బ్తె శాతం దిగుబడి తగ్గిందని ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా రావడం లేదని రైతు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవడం జరిగింది వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్థులు దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండడం వలన పత్తిలో తేమ శాతం పెరిగిందని వ్యాపారస్థులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు దీంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నా రని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి పత్తి పంటకు బోనస్ ఎగవేశారని విమర్శించారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్ల కు మాత్రమే ఇస్తామనడం దొడ్డు వడ్లు పండించిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు రుణ మాఫీని పూర్తిగా చేయలేదు,



రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు. కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు.రైతును అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందని విమర్శించారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. వ్యవసాయ అధికారులు, గెలిచిన ప్రజా ప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగార్జున రెడ్డి క్లస్టర్ ఇంచార్జి లు ఎస్ కె మౌలానా ఎస్ కె మస్తాన్ జాటోత్ బాలు నాయక్ గుడి పూడి నాగేశ్వరరావు బాలు నాయక్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజార్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ బందారపు శ్రీనివాస్ జాటోత్ రమేష్ లకావత్ ప్రవీణ్ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ సొంటి లక్ష్మణ్
మాజీ సర్పంచులు భూక్యా వెంకన్న సుమన్ పోతరాజు కట్టయ్య సోషల్ మీడియా ఇంచార్జి ముద్దంగుల సంపత్ అంగిరేకుల నాగరాజు అశోక్ నగర్ యూత్ అధ్యక్షులు నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకనే
# తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు





- నా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా.
- పది సంవత్సరాల విధ్వంసానికి పది నెలల్లో మార్గం చూపిస్తున్నాం..

జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

అంబేద్కర్ భవన నిర్మాణానికి నా వంతు కృషి చేస్తా

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 03** ఉద్యమంలో తెలంగాణ రావడానికి కృషి చేసిన వ్యక్తి కోదండరాం అని అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఆ పదవికే ఆయన గౌరవాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. పదవీ పొందిన అనంతరం తొలి సారిగా హుజురాబాద్ ప్రాంతానికి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో గల సిటీ సెంట్రల్ హాల్ జరిగిన పౌర సమాజంతో మాట ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్ల పాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్, సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైజరీ బోర్డులో నియమించామని ఆకునూరి మురళీ పి.ఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు. అదే విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలు జరుపు కోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన అంబేద్కర్ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి జమ్మికుంట,హుజురాబాద్ హాస్పిటల్ లకు పదిహేను లక్షలు ఇప్పటికే కేటాయించామని తెలిపారు. వైద్యుల కొరత ఉన్నది నిజమేనని దానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజా,పౌర సమాజ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఇచ్చినందుకు నిర్వాహకులను అభినందించారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన పాత్రికేయుల నివేశన స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని,గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీ గా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నట్టు ఆలస్యం అయినా త్వరలో జర్నలిస్టుల సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమస్య తెలిసినా కావాలనే జర్నలిస్టులను ఎల్ఐసి వారిని మోసం చేశారని,ప్రజా ప్రభుత్వంలో ఏలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు.

# అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులది

రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుంది

పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటు

రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుంది

ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూలు జిల్లా :** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులదేనని పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నాగర్ కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుందన్నారు. రూ. 1.20 కోట్లతో ఉమామహేశ్వర ఆలయాన్ని ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయనుందని మంత్రి జూపల్లి తెలిపారు.

రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఈ రోజు తాము ఏ పని చేయాల్సి వచ్చేది కాదని అన్నారు.



నాగార్జున సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగా సాగర్ బ్యాక్ వాటర్‌లో వాటర్ స్పోర్ట్స్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అలాగే, నాగార్జున సాగర్, బుద్ధవనంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్టార్ హెూటళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.
కాగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

# అమెరికా ఎన్నికలు.. కీ రోల్‌లో నేటివ్ ఇండియన్స్




**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు. అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్దమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్ ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎ దురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటీజీలు మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షలు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యంలో భారతీయులు ఎటు మొగ్గుచూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షరాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షరాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్ట్స్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అబ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాష్ట్రాలు కీలకం అవుతున్నారు

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై




**ముంబై :** రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు.భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది. గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరత్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరత్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానా బాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకు న్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్‌లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు.


## ఏం చేసైనా అధికారంలోకి రావడమే మోదీ లక్ష్యం



**వయనాడు:** మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై వయనాడ్ లోక్‌సభ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ప్రజాక్షేమం కోసం కాకుండా వాణిజ్యవేత్తల ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలను విడగొట్టడం, విద్వేష వ్యాప్తి, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యమని వయనాడ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక అన్నారు. "మోదీ వాణిజ్య మిత్రుల కోసమే ఆయన ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చే ఆలోచన లేదు. కొత్త ఉద్యోగాల ఇవ్వదు, మెరుగైన విద్యా, ఆరోగ్య సౌకర్యాలు, ప్రోగ్రామ్‌ల పట్టింపు అసలే లేదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. మిమ్మల్ని విడగొడుతుంది, విద్వేష వ్యాప్తి చేస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలను అణగదొక్కి మీ హక్కులను ఊడలాక్కుంటుంది" అని ప్రజలను ప్రియాంక అప్రమత్తం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచిన వయనాడ్ ప్రజలకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీని విమర్శించడమే పనిగా బీజేపీ పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. ఆయన ప్రతిష్టను దిగజార్జేందుకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని, అయితే సత్యం కోసం పోరాడుతున్న రాహుల్‌కు ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, ఆయన పోరాటానికి దన్నుగా ఉన్నారని ప్రశంసించారు. గత ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నుంచి గెలిచిన రాహుల్ గాంధీ ఆ సీటుకు రాజనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో ఆ సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగారు. ప్రియాంకపై నవ్య హరిదాస్‌ను బీజేపీ ఎన్నికల బరిలోకి దింపింది. నవంబర్ 13న వయనాడ్ ఉపఎన్నికకు పోలింగ్ జరుగనుంది.

## కేతన పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ స్టిక్కర్ లు అంటించిన మున్సిపల్ అధికారులు






**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 03:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేతన పల్లి 9వ వార్డు సర్వే సంబంధిత ప్రొ ఫార్మాలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా మున్సిపల్ అధికారులు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్ లను అంటించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ గద్దె రాజు రెవెన్యూ అధికారి కే సతీష్ వార్డు అధికారి శ్రీమతి ప్రియా మాల తొమ్మిదవ వార్డు మున్సిపల్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోపాల్ నగర్ కాలనీ అయ్యప్ప సేవా సమితి కార్యవర్గం ఎన్నిక



**షణ్ముఖ వెలుగు భైంసా ప్రతినిధి నవంబరు 03:** ఏపీ నగర్ శాస్త్రి నగర్ శివాజీ నగర్ గోపాల్ నగర్,సంతోష్ నగర్ కు చెందిన అయ్యప్ప మాల ధారణ భక్తులు ఆదివారం గోపాల్ నగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఆశమొల్ల మోహన్ ఉపాధ్యక్షులు గా మెంచు శివాజీ కార్యదర్శిగా దేశెట్టి వెంకటేష్ కోశాధికారిగా కేం శెట్టి సాయిబాబా గౌరవ సలహా సభ్యులుగా సాయినాథ్ సాయి ప్రసాద్ రాములు తదితరులు ఎన్నుకోబడ్డారు, కాలనీ కి చెందిన అయ్యప్ప మాల ధారణ భక్తులు కలకడ వారి నరేష్ మంచాల్ నరేష్ కొట్టుర్వర్ రాజేష్ ఉప్పు నరేందర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు,

## ఈ నెల 6 న యాదగిరిగుట్ట కు సీఎం రేవంత్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 03 :** ఈ నెల 6 న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు సమాచారం. సీఎం 6 వ తేదీన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండవద్దని అధికారులను ఆదేశించారు.

## టీటీడీ బోర్డు మెంబర్ నర్సిరెడ్డి కి శుభాకాంక్షలు







**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, నవంబర్ 3)**
నూతనంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఎంపికైన తెలంగాణ సీనియర్ టిడిపి నాయకుడు నర్సిరెడ్డిని ఆదివారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ట్రెజరర్ ఎంవిపి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త మల్లికార్జున్, వి సుబ్రహ్మణ్యం, జి వెంకటేశ్వర్లు, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com